బొడ్రాయిబజార్ : ఉత్తర ద్వార దర్శనం చేసుకుని పూజలు నిర్వహిస్తున్న న్యాయమూర్తులు శ్రీవాణి, ప్రశాంతి

అర్వపల్లి నరసింహస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

ఉప్పొంగిన భక్తి భావం

- వైభవంగా ముక్కోటి ఏకాదశి
- తెల్లవారుజాము నుంచే బారులు తీరిన భక్తులు
- కిటకిటలాడిన ఆలయాలు
- ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనం

బొడ్రాయిబజార్, డిసెంబర్ 23 : భక్తి భావం ఉప్పొంగింది. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముక్కోటి ఏకాదశిన భూవికి దిగివచ్చిన మూడు కోట్ల దేవతలు మెచ్చేలా జిల్లా వ్యాప్త ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఏడాదికి 24 ఏకాదశుల్లో సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశిని ముక్కోటి ఏకాదశిగా భావించి భక్తులు శనివారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారా దర్శనానికి ఆలయాల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలువురు భక్తులు ఉపవాసాన్ని ఆచరించి రాత్రి దైవ సన్నిదిలో జాగరణ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

నేరేడుచర్ల : వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మఠంపల్లి : స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్
- క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ

తిరుమలగిరి, డిసెంబర్ 23 : సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం జిల్లా మైనార్టి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రేమ విందులో పాల్గొని సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వీరబహ్మాచారి, ఎంపీపీ స్నేహలత, తాసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేశ్‌చారి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మండలాధ్యక్షుడు నరేశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరిలో క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాకెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నడిగూడెం : క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్యోతీమధుబాబు

చిలుకూరు : ఆర్ఎన్ఆర్ కాలనీ చర్చిలో క్రిస్మస్ దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు గొప్పతనాన్ని వివరిస్తూ గీతాలు ఆలపించారు. పలువురికి ప్రభుత్వం తరుపున దుస్తువులు అందజేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు.

మేళ్లచెర్వు : ఐడీఎల్ స్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

బీఆర్ఎస్ నాయకుడి మృతి ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సంతాపం

నాగారం, డిసెంబర్ 23 : నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కడారు సత్తిరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా మృతిచెందారు. భౌతికకాయాన్ని శనివారం సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, సర్పంచ్ కుంభం కరుణాకర్, గుంటకండ్ల రామచంద్రారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండగాని అంబయ్య, మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, మాజీ సర్పంచ్ చిప్పలపల్లి రాములు ఉన్నారు.

రేపు, ఎల్లుండి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు

బొడ్రాయిబజార్, డిసెంబర్ 23 : ఈ నెల 25, 26న రెండు రోజుల పాటు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డు, కార్యాలయానికి సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి ఎండీ. ఫసియుద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 25న క్రిస్మస్, 26న బాక్సింగ్ డే సందర్భంగా సెలవు ప్రకటించినట్లు వెల్లడించారు. వ్యాపారులు, రైతులు విషయాన్ని గమనించి మార్కెట్‌కు ఎలాంటి దిగుబడులు తీసుకురావొద్దని పేర్కొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోతె, డిసెంబర్ 23: మండలంలోని అప్పన్నగూడెంలో శనివారం ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధులతో సీసీ రోడ్డు పనులను పలువురు నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కీసర సంతోష్ రెడ్డి, జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, అశోక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెట్రోల్ పంప్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ రాహుల్ హెగ్డే

కోదాడ రూరల్, డిసెంబర్ 23 : పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. శనివారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్‌ను పరిశీలించి మాట్లాడారు. అనంతగిరి రోడ్డులోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రుపొందించనున్నట్లు చెప్పారు. అనంతరం పోలీసుల అధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ పంప్ నిర్వహణను పరిశీలించారు. వినియోగదారుల మెప్పు పొందేలా సిబ్బంది పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాశ్, సీఐ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

యువత ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

జ్యోతి ప్రజ్వలన చేసి యువజనోత్సవాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, డిసెంబర్ 23 : స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ఉన్నతమైన ఆశయాలను కలిగి జీవితంలో తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు, కళాకారులు తాము పాల్గొనే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్య, బాల భవన్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ, బీఆర్ఎస్ యువ నాయకులు చిరివెళ్ల శబరి, వైస్ ప్రిన్సిపాల్ సైదులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

హెడ్ పోస్ట్‌మాస్టర్ సునీల్

నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న హెడ్ పోస్ట్‌మాస్టర్ సునీల్

బొడ్రాయిబజార్, డిసెంబర్ 23 : ప్రతి ఒక్కరు సేవా దృక్పథం కలిగి తమకు తోచిన విధంగా ఇతరులకు సహాయ పడాలని సూర్యాపేట హెడ్ పోస్ట్ మాస్టర్ బొజ్జా సునీల్‌కుమార్ అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పోస్టాఫీస్ కార్యాలయ సిబ్బందితో కలిసి శనివారం కేక్ కట్ చేసి నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీఎం వెంకన్న, ట్రెజరర్ వెంకన్న, లవ, సాయి, మహేశ్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నేరేడుచర్ల మండల నూతన కార్యవర్గం

కృష్ణయ్య

నేరేడుచర్ల, డిసెంబర్ 23 : నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల టీఎస్ యూటీఎఫ్ మహా సభలను శుక్రవారం రాత్రి నేరేడుచర్లలో నిర్వహించారు. సమావేశంలో నేరేడుచర్ల మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలిగా మాధవి, ప్రధాన కార్యదర్శిగా అక్కయ్యబాబు, కోశాధికారిగా ఎం.యాదగిరిని ఎన్నుకున్నారు. మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శులు దామోదర్, రవీందర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సాంబయ్య, జిల్లా కమిటీ సభ్యులు సైదులు నాయక్, గెజిటెడ్ హెచ్ఎం శ్రీనివాస్‌రావు, సీనియర్ నాయకులు రామస్వామి, నరసింహారావు పాల్గొన్నారు.

అక్షింతల కలశం ఊరేగింపు

మేళ్లచెర్వు, డిసెంబర్ 23 : అయోధ్య రామ మందిరంలో జనవరి 22న ప్రాణప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ జరుగనున్న నేపథ్యంలో అక్షింతల కలశం మండల కేంద్రానికి చేరుకున్నది. శనివారం ముక్కోటి ఏకాదశి, గీత జయంతిని పురస్కరించుకుని కలశాన్ని రథంపై ఉంచి మేళతాళాలు, కోలాటాల నడుమ మేళ్లచెర్వు పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో కన్వీనర్ తవ్వా అనీల్, కో కన్వీనర్లు సైదులు, నాగబ్రహ్మారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రథంపై అక్షింతల కలశాన్ని ఊరేగిస్తున్న భక్తులు

మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

శ్రీజ

తిరుమలగిరి, డిసెంబర్ 23 : గణిత దినోత్సవం సందర్భంగా సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో అనంతారం మోడల్ స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని గొడుగు శ్రీజ ప్రతిభ చూపి జిల్లా స్థాయిలో ప్రథమ, అలాగే రాష్ట్ర స్థాయిలో 14వ స్థానంలో నిలిచింది. పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

అభ్యుదయ రైతు శేషుకుమార్‌కు సన్మానం

నడిగూడెం, డిసెంబర్ 23 : దేశానికి రైతు వెన్నెముక అని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని సిరిపురంలో అభ్యుదయ రైతు శేషుకుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతు లేకుండా మానవాళికి మనుగడ లేదన్నారు. రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఏఈఓ వినోద్, కాసాని వెంకటేశ్వర్లు, పసుపులేటి జనార్ధన్, బుచ్చి రాములు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఇద్దరి మృతి

తిరుమలగిరి, డిసెంబర్ 23 : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల గ్రామానికి చెందిన పొన్నం వెంకన్న(49) శుక్రవారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడు. పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టమ్ కోసం తుంగతుర్తి ఏరియా దవాఖానకు తరలించారు. వెంకన్న భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

జామ్లాతండాలో మరొకరు..

మఠంపల్లి : మండలంలోని జామ్లాతండాలో భూక్య కృష్ణ (35) కరెంట్ షాక్‌కు గురై చనిపోయాడు. ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన కృష్ణ తన వ్యవసాయ పొలంలో మోటార్ స్విచ్ ఆన్ కాక పోవడంతో కరెంట్ కోసం ట్రాన్స్‌ఫార్మర్ ఏబీ స్విచ్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మరణించాడు. కృష్ణ భార్య కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కారును ఢీకొన్న బైక్.. వ్యక్తి మృతి

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. అనంతరగిరి మండలం రంగయ్యగూడేనికి చెందిన షేక్ సైదులు (45) భార్య షేక్ హుస్సేన్‌బీతో కలిసి బైక్‌పై మఠంపల్లి నుంచి హుజూర్‌నగర్ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో చిలుకూరు మండల కేంద్రానికి చెందిన గురవయ్య అనే వ్యక్తి కారులో హుజూర్‌నగర్ నుంచి మఠంపల్లి వైపు వెళ్తున్నాడు. అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టాడు. దాంతో సైదులు, హుస్సేన్ బీకి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సైదులు మృతి చెందాడు. మృతుడి తమ్ముడు బడేసాబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటో బోల్తా.. ఏడుగురికి గాయాలు

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 23 : ఆటో బోల్తా పడి ఏడుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ ఘటన సూర్యాపేట పట్టణ పరిధి గాంధీనగర్ సమీపంలో సూర్యాపేట జనగామ రోడ్డులో శనివారం జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని దాస్‌తండాకు చెందిన శ్రీదేవి, అచ్చమ్మ, కృష్ణ, భారతి, సునీత, కవిత ఆటోలో సూర్యాపేట నుంచి దాస్‌తండాకు వెళ్తున్నారు. మార్గ మధ్యలో గాంధీనగర్ సమీపంలో జనగామ రోడ్డులో ఒక్కసారిగా కోతి అడ్డు రావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దాంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలయ్యాయి. వారిలో కృష్ణ, అచ్చమ్మ, శ్రీదేవి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ప్రభుత్వ పాఠశాలకు గేటు బహూకరణ

నేరేడుచర్ల మండలం పుల్గంబండతండాలోని ప్రభుత్వ పాఠశాలకు గేట్‌ను బహూకరించి ప్రారంభిస్తున్న దృశ్యం

నేరేడుచర్ల, డిసెంబర్ 23 : మండలంలోని పుల్గంబండతండా గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు ఎంజెఎఫ్‌లైన్ కట్టా శ్రీనివాస్‌రెడ్డి పాఠశాలకు గేటును బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీధర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బట్టు మధుతో కలిసి గేటును ప్రారంభించారు. పాఠశాలకు గేటు బహూకరించిన శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రామస్వామి, సత్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ సైదమ్మ పాల్గొన్నారు.

బలగం నటుడు కార్తానందంకు సన్మానం

నేరేడుచర్ల, డిసెంబర్ 23 : బలగం చిత్రంతో గుర్తింపు పొందిన గరిడేపల్లి మండలం కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన నటుడు కార్తానందంను శనివారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ పేద కుటుంబనికి చెందిన కర్తానందం కళల పట్ల ఆసక్తితో, స్వయం కృషితో నటనలో రాణిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల మండలం పుల్గంబండతండాలోని ప్రభుత్వ పాఠశాలకు గేట్‌ను బహూకరించి ప్రారంభిస్తున్న దృశ్యం

పలు దుకాణాల్లో చోరీ

చోరీ జరిగిన దుకాణాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

నూతనకల్, డిసెంబర్ 23 : మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ చలిగంటి నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఏ టూ జడ్ దుకాణం ముందు పార్క్ చేసిన బైక్‌ను (టీఎస్ 26జీ 7675), ఏవీఎం మొబైల్ దుకాణ షట్టర్ తాళాలు పగులగొట్టి నగదును అపహరించుకు పోయినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని తుంగతుర్తి సీఐ బ్రహ్మమురారి పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్

త్రిపురారం, డిసెంబర్ 23: మండలంలోని చెన్నాయిపాలెం జడ్పీహెచ్ఎస్‌లో శనివారం పంచాయతీ ఎన్నికలపై మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు పోటాపోటీగా ఎన్నికల్లో పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఎన్నికల పట్ల అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు హెచ్ఎ సైదిరెడ్డి తెలిపారు. నామినేషన్ స్వీకరణ కోసం గ్రేడ్-2 అధికారుల నియామకం, ఎన్నికల నిర్వహణకు నామినేషన్ స్వీకరణ సందర్భంగా 8 మంది నామినేషన్లు వేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. ఈ గుర్తులను పేపర్‌లో ముద్రించి విద్యార్థులకు వార్డు వారీగా ఎలా ఓటు వేయాలో రెండు గంటల పాటు శిక్షణ ఇచ్చారు. పోటీలో ఉన్న విద్యార్థులు ప్రచారం నిర్వహించారు. అనంతరం గెలిచిన అభ్యర్థులను ప్రకటించారు. సైదయ్య, సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న విద్యార్థులు

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కోదాడ రూరల్, డిసెంబర్ 23 : కోదాడ కోర్టు ఆవరణ ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శనివారం కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్, జూనియర్ సివిల్ అడిషనల్ జడ్జి భవ్యశ్రీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగార్జున, ఉపాధ్యక్షుడు శ్రీనివాసనాయుడు, ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, పాషా, లక్ష్మీనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు 'దరస్తు' పుస్తకావిష్కరణ

రామగిరి, డిసెంబర్ 23 : తెలంగాణ కథా సంకలనం 'దరస్తు' పుస్తకావిష్కరణ ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు నల్లగొండ కథా పాఠశాల కన్వీనర్ పెరుమాళ్ల ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నల్లగొండ ఎన్జీ కళాశాలలో 10గంటలకు నిర్వహించే కార్యక్రమనికి సుద్దాల అశోక్‌తేజ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున కార్యక్రమానికి కవులు, రచయితలు విజయవంతం చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
800 Sq.Yds (120x60 feet) East facing 30 feet Road, prime location, Near Nalgonda public school, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ సందు కలదు. సం||ప్ర||6303025110, 9888808442.
NLG-310842

WATER PROOFING
★సైడ్‌వాల్స్, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంక్స్, సంప్స్, స్విమ్మింగ్ పూల్స్, ఎటువంటి బిల్డింగ్ లీకేజీ అయినా నాణ్యమైన కెమికల్స్‌తో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. 10 సం||లు గ్యారంటీ ఇవ్వబడును. పెయింటింగ్ వర్క్, ప్లంబింగ్ వర్క్ చేయబడును. Ph: 9494209227.
NT-314382

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

LAND FOR SALE
★RRR రోడ్‌కి 1 కి.మీ. దూరంలో గ్రా|| కోనపురం, మం|| తుర్కపల్లి, జి|| యాదాద్రి (1.13 ఎకరాల ల్యాండ్) వ్యవసాయ భూమి అమ్మకం కలదు. సంప్రదించండి: 9700223688.
NT-319211

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతితో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ సందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | హుజూర్‌నగర్: 9182777638